సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 17 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 07-04-2026

## రాష్ట్రానికి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హె చ్ పీ వీ టీకా



- 3.45 లక్షల్లో ఇప్పటికే 33.19% మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ
- ఇప్పటికే 1.14 లక్షల మందికి వ్యాక్సిన్ పంపిణీ
- మొత్తం 3.81 లక్షల డోసుల వాక్సిన్ రాక
- కొనసాగుతున్న వ్యాక్సిన్ కేంద్రాలు

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హె చ్ పీ వీ వ్యాక్సిన్ ను పంపించింది. గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల వ్యాం వ్యాక్సిన్ ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు మిగతా 2లో

## 'అందుకే వైఎస్ జగన్ మావిగన్ పేరు సూచించారు'

వైఎస్సార్‌సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా?
అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు.
అమరావతి పేరుతో ప్రజలను చంద్రబాబు
మోసం చేస్తున్నారంటూ దుయ్యబట్టారు
గ్రీన్ జోన్ పేరు చెప్పి చంద్రబాబు.. రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.
టీడీపీ ఏడేళ్ల పాలనలో విజయవాడకు ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి"
అంటూ వెల్లంపల్లి డిమాండ్ చేశారు.




వైఎస్సార్‌సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. గ్రీన్ జోన్ పేరు చెప్పి చంద్రబాబు.. రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. టీడీపీ ఏడేళ్ల పాలనలో విజయవాడకు మిగతా 2లో

- సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణగా ఎన్డీయే ప్రభుత్వం నిలుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు.
- రాయలసీమ ప్రాంతాన్ని పండ్ల తోటల హబ్‌గా మార్చడమే కాకుండా, సాగునీటి భద్రత ద్వారా ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
- 'సాగునీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
- రాయలసీమ ప్రాంతాన్ని పండ్ల తోటల హబ్‌గా మార్చడమే కాకుండా, సాగునీటి భద్రత ద్వారా ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

### భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి..

## ప్రతి నీటిబొట్టు బంగారుకణం

**సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణ బీజేపీ**

**మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నెంబర్ వన్**

**పోలవరం విజన్ 2027**

**ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని: అమరావతి**



సోమవారం అనంతపురం జిల్లాలో నిర్వహించిన 'సాగునీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి పొదుపు, సాగునీటి ప్రాజెక్టులు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

నీటి బొట్టు - బంగారు కణం

ప్రతి నీటి బొట్టు విలువను అందరూ గుర్తించాలని, భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. గతంలో తాము ప్రవేశపెట్టిన ఇంకుడు గుంతలు, పంటకుంటలు, 'నీరు-మీరు', 'నీరు-ప్రగతి' వంటి పథకాలు భూగర్భ జలాల పెంపునకు ఎంతో దోహదపడ్డాయని గుర్తుచేశారు. మిగతా 2లో

## అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తాం




- ఆయనను జైలుకు పంపుతాం: అసోం సీఎంపై రాహుల్ ధ్వజం
- ల్యాండ్ ఏటీఎం కుంభకోణం
- అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు.
- ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని ఆరోపించారు. మిగతా 2లో

## పేలుడులో గాయపడ్డ కానిస్టేబుళ్లకు అండగా ఉంటాం

**పోలీసులకు ధైర్యం చెప్పిన మంత్రి**

- ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన హోం మంత్రి
- కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.
- మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీసులకు ధైర్యం చెప్పారు .




అమరావతి : కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మిగతా 2లో

## శత్రు దేశాలు కూడా మన దేశంపై దాడి చేసేందుకు భయపడుతున్నాయి: మాధవ్

**విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకం**

- విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.
- విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగురవేసి.. నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు



విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగురవేసి.. నాయకులు, మిగతా 2లో

## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి



- పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తంచేశారు.

పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తంచేశారు.ఇన్నాళ్లు తమకు మిగతా 2లో

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి



- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులు చేసింది. మిగతా 2లో

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ



- బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.
- భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా 2లో

- ఏబీఎన్ రాధాకృష్ణా.. నీ కౌంట్‌డౌన్ మొదలైంది
- వైయస్. జగన్ 'మావిగన్'పై ప్రజల్లో విస్తృత చర్చను చూసి కూటమి నేతల్లో వణుకు మొదలైంది.ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎల్లో మీడియా జడలు విప్పి రాక్షస విన్యాసాలు చేస్తోంది.
- మావిగన్ చర్చను అడ్డుకోవడానికి క్షుద్ర విద్యలన్నీ ప్రదర్శిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారు.
- వైయస్. జగన్ ని దూషిస్తేనే ఎమ్మెల్యేలకు ర్యాంకింగ్ పెరుగుతుందని చంద్రబాబు టార్గెట్ పెట్టారు.
- అవినీతి చేసినా పర్లేదు కానీ. జగన్ గారిని తిట్టడమే కూటమి ఎమ్మెల్యేల లక్ష్యం.
- రాధాకృష్ణ తన 'చెత్తపలుకు'లో అత్యంత దిగజారి వైయస్సార్సీపీ నేతలపై విషం చిమ్మారు.

### మావిగన్ ప్రతిపాదనతో చంద్రబాబు అవినీతి

## కోటలు బద్దలవుతున్నాయి.

**నువ్వా మా కుటుంబాల గురించి మాట్లాడేది?**

**ఆంధ్రజ్యోతి పత్రిక కాదు.. అది దళారుల కరపత్రం**

**రాధాకృష్ణా, నిన్ను నడిరోడ్డుపై నిలబెట్టడం ఖాయం**

**మా కుటుంబ సభ్యులపై విషం చిమ్మితే సహించం**



వైయస్. జగన్ 'మావిగన్'పై ప్రజల్లో విస్తృత చర్చను చూసి కూటమి నేతల్లో వణుకు మొదలైంది.ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎల్లో మీడియా జడలు విప్పి రాక్షస విన్యాసాలు చేస్తోంది .మావిగన్ చర్చను అడ్డుకోవడానికి క్షుద్ర విద్యలన్నీ ప్రదర్శిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారు .వైయస్. జగన్ ని దూషిస్తేనే ఎమ్మెల్యేలకు ర్యాంకింగ్ పెరుగుతుందని చంద్రబాబు టార్గెట్ పెట్టారు.అవినీతి చేసినా పర్లేదు కానీ.. మిగతా 2లో

## గత పాలకుల వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి



- పిడుగురాళ్ల మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి సేవలు ఈ ఏడాది ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు.
- ఈ మెడికల్ కాలేజీ, బోధన ఆసుపత్రి నిర్మాణం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.
- సోమవారం పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. మిగతా 2లో

# కాల్వబుగ్గ బుగ్గ రామేశ్వరం ఆలయంలో చోరీ జరిగిన కేసులో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు నిందితులు అరెస్ట్






## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 06 ( సీమ కిరణం న్యూస్ ) :** నిందితుల నుండి 4 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నాం.రెక్కి చేసి మొత్తం 5 మంది నేరానికి పాల్పడ్డారు. మొత్తం 10 కిలోల వెండి దొంగలించారు. వీరి పై ఐడి అరాక్ కేసులు ఉన్నాయి.మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. మిగిలిన ముగ్గుర్ని త్వరలో అరెస్టు చేస్తాం. మిగిలిన ప్రాపర్టీ ని రికవరీ చేస్తాం. టోల్ గేట్ లలోని సిసి టివి ఫుటేజిల టెక్నాలజీ ఆధారంగా ఈ కేసు ను చేధించాం. ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ సిఆర్ .నెంబర్ : 46/2026, సెక్షన్ 331(4), 305(డి) బిఎన్ఎస్ కేసులో భ్రమరాంబ బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం, కాల్వబుగ్గ యందు 16/17.03.2026 వ తేదీ నాడు గుర్తు తెలియని దొంగలు దొంగతనానికి పాల్పడినారు. దొంగలను పట్టుకోవడానికి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డి.యస్.పి. జె.బాబు ప్రసాద్ ఆద్వర్యంలో కర్నూలు రూరల్ సర్కల్ సి.ఐ. యం.చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు పిఎస్ యస్.ఐ. యు .సునిల్ కుమార్, ఉలిందకొండ పిఎస్ యస్.ఐ ఎ.ధనుంజయ, కె.నాగలపురం పిఎస్ యస్.ఐ. ఏ .అఖిల్ లతో స్పెషల్ టీమ్ లు ఏర్పాటు చేశారు. దొంగతనానికి సంబంధించి ఇద్దరు నిందితులు.

1) అర్జున్ పూనం కుంబ్హార్ (పుణె, మహారాష్ట్ర)

2) అక్షయ్ జైసింగ్ ఠాకూర్ (చించ్వడ్, మహారాష్ట్ర) లను 05.04.2026 వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు అరెస్టు చేయడం జరిగినది. నిందితులు తమ సహచరులు జెర్నల్, అమిత్, బజరంగి లతో కలిసి ఈ నేరము చేసినట్లు అలాగే నెల్లూరు జిల్లా, దుత్తలూరు పోలీసు స్టేషన్ పరిధిలో నర్రవాడ ఎల్లమ్మ గుడిలో దొంగతనం మరియు ఇతర దొంగతనాలు ఇంకా ఏమైనా చేసినారా అని విచారణ చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న చోరీ కాబడిన వస్తువులు: వెండి నాగాభరణం ముక్కలు, వెండి సింహం విగ్రహ ముక్కలు, అమ్మవారి పీటం ముక్క, ధారా పాత్ర, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు: పెద్ద బోల్ట్ కట్టర్, స్క్రూ డ్రైవర్లు, గ్లౌజులు, నిందితుల వాహనం: మారుతి సుజుకి వాగన్ ఆర్ ఎంఎచ్ 14 జెఆర్ 4662, నిందితుల మొబైల్ ఫోన్లు (వన్ ప్లస్ , వివో టి2x5జి)

**విచారణలో ముఖ్యాంశాలు:**

నిందితులు ఆలయాల పరిసర ప్రాంతాలను గూగుల్ మ్యాప్ ద్వారా గుర్తించి, రాత్రి సమయంలో తాళాలు కట్ చేసి దొంగతనాలు చేశారు.

సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర సాంకేతిక సాక్ష్యాదారాలతో నిందితుల ప్రమేయం నిర్ధారించబడింది.

**తదుపరి చర్యలు:**

మిగిలిన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కేసు ను త్వరత గతిన ఛేదించిన కర్నూల్ డీస్పీ బాబు ప్రసాద్ ని , కర్నూల్ రూరల్ సీఐ ఎం .చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు, ఉలిందకొండ, కె.నాగలపురం, కర్నూలు తాలూకా ఎస్.ఐ. లు యు .సునిల్ కుమార్, ఏ .ధనుంజయ, ఏ .అఖిల్, పి .మోహన్ కిషోర్ రెడ్డి, మరియు సిబ్బంది ఎచ్ సి జి.ప్రతాప్ కుమార్, ఆర్.సుబ్బరాయుడు, పీసీస్ వా.సమీర్, కిరణ్, మద్దిలేటి, రవీంద్ర సింగ్, వెంకటరమణ, సోమేష్ లను కర్నూలు ఎస్పీ అభినందించినారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు. ఎప్రజలకు విజ్ఞప్తి: ఆలయాలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.

# స్పాట్‌లో రూ.20,000 సహాయం చేసిన గంట్ల శ్రీనుబాబు జర్నలిస్టుల పట్ల ఉదారతకు ప్రత్యేక గుర్తింపు



## నగరంలో నేడు విశాఖ జర్నలిస్టు పాలిట వరం

**ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 6 ( సీమ కిరణం న్యూస్ ) :** జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి సహాయం చేస్తున్న గంట్ల శ్రీనుబాబు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఎవరైనా సహాయం కోరితే రేపు, ఎల్లుండి అంటూ ఆలస్యం చేసే ఈ రోజుల్లో, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే స్పందించి స్పాట్‌లోనే రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్టుల సమస్యలను గమనించి, వారి కష్టకాలంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్న శ్రీనుబాబు గారు ఎప్పటికప్పుడు సహాయక చర్యల్లో ముందుంటారని స్థానిక జర్నలిస్టులు పేర్కొన్నారు. అవసరం ఉన్నప్పుడు మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో సహాయం చూపించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఇక నగరంలో నేడు గ్రూపు సభ్యులు నిరంతరం జర్నలిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలు, వారు అందిస్తున్న సహాయ సహకారాలు విశేషంగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమాలను బాధ్యతతో సమన్వయం చేస్తూ నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్ ప్రత్యేకతగా గుర్తింపు పొందుతున్నారు. వారి సమర్థ నిర్వహణ వల్ల విశాఖ జర్నలిస్టులకు కొండంత బలం చేకూరుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జర్నలిస్టుల పట్ల ఈ విధంగా అందుతున్న సహకారం, సంఘీభావం మీడియా రంగంలో పనిచేసే వారికి నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుందని సహచరులు పేర్కొన్నారు.

# 48వ వార్డులో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మన ఊరు - మన జెండా పేరుతో జెండా ఆవిష్కరించిన గంకల

## 200మంది పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేసిన గంకల



**ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 6 ( సీమ కిరణం న్యూస్ ) :** జీవీఎంసీ 48వ వార్డులో 48వ వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్య నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు.ప్రపంచంలో అతిపెద్ద శక్తివంతమైన రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ ఈ రోజు ఒక మహావృక్షంగా మారిందన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు.దేశ నిర్మాణం లో సమస్యల పరిష్కారనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ ని అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్దే లక్ష్యంగా అడుగులు వేస్తోందన్నారు.విశాఖ నార్త్ లో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు సారధ్యంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో బిజెపి పార్టీ తరఫున పోటీ చేసి జీవీఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలిచి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని,వార్డు అభివృద్ధి బిజెపి పార్టీతో సాధ్యమని నిరూపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి డాన్సులు వేసి కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. ఇదే ఉత్తేజంతో రానున్న జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపికి అధిక సీట్లు గెలుపొందేలా కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డులో సుమారు 200 మంది పేద ప్రజలకు గంకల కవితా అప్పారావు యాదవ్ చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేశారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఏ సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు యాదవ్ పిలుపునిచ్చారు.

# డాక్టర్ సమీక్ష రెడ్డి మరియు డాక్టర్ వైశాఖ్ విశ్వన్ మరణాలపై సంతాపం తెలిపిన భారత వెటర్నరీ అసోసియేషన్



## ఏప్రిల్ 6న బ్లాక్ బ్యాడ్జ్ నిరసనకు పిలుపు.

**(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 6 ( సీమ కిరణం న్యూస్ ) :** డోన్ పట్టణంలో పశుసంవర్ధ శాఖ సహాయ సంచాలకులు నాగరాజు ఆధ్వర్యంలో వెటర్నరీ సిబ్బంది కర్ణాటక రాష్ట్రం శివమొగ్గలో నీటి ఏనుగు దాడిలో మృతి చెందిన వెటర్నరీ డాక్టర్ సమీక్ష రెడ్డి మరియు గుజరాత్ జామ్ నగర్ లో ఏనుగు స్నానపుకుంటలో మృతి చెందిన సీనియర్ వెటర్నరీ డాక్టర్ వైశాక్ విశ్వన్ ల మరణానికి నిరసన తెలుపుతూ పశువైద్యశాల నుంచి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ...కొందరి నిర్లక్ష్యం,జూ సిబ్బంది సరైన రక్షణ లేకపోవడం వలన ఇద్దరు వెటర్నరీ డాక్టర్లు మృతి చెందడం జరిగింది. వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని మృతి చెందిన వారి కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నల్ల బర్జిలతో నిరసన తెలిపారు.డాక్టర్ సమీక్ష రెడ్డి మరణంపై తక్షణం మరియు పారదర్శకంగా విచారణ జరిపి,అన్ని స్థాయిలలో బాధ్యతను నిర్ధారించాలి.వంటారా,జామ్నగర్లో లో డాక్టర్ వైశాఖ్ విశ్వన్ మరణంపై సమగ్ర విచారణ జరిపి, ఆయన ఏ పరిస్థితుల్లో ఏనుగు కుంటలో కనుగొనబడ్డారో పూర్తి వివరాలు వెలికితీయాలి.జూలు, సఫారీలు,రక్షణ కేంద్రాలు మరియు శరణాలయాల్లో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్లకు తప్పనిసరి భద్రతా ప్రోటోకాళ్లు, అత్యవసర సిద్ధత వ్యవస్థలు మరియు తగిన సిబ్బంది నియామకం కల్పించాలి.ఒంటరిగా లేదా ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న మహిళా వెటర్నరీ డాక్టర్లకు ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయాలి.మృతుల కుటుంబాలకు సంస్థాగత మద్దతు మరియు తగిన పరిహారం అందించాలి. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌసియా బేగం, డాక్టర్ భాను,డాక్టర్ పద్మావతి దేవి,రఫీ, నవ్య, రామాంజనేయులు, రోజా,లక్ష్మి,సునీత యాకోబ్,సుభా హాన్, పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసే సర్వేయర్ లను సస్పెండ్ చేయాలి : సిపిఐ

## గ్రామాలలో రైతులకు రీ సర్వే అవకతవకలు అరికట్టాలి : సిపిఐ



**వెల్దుర్తి, ఏప్రిల్ 06, (సీమకిరణం న్యూస్) :** గ్రామాలలో రైతులకు రీ సర్వే అవకతవకలు అరికట్టాలని రైతులను మోసం చేసే సర్వేయర్ లను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షుడు డి రాజు, సిపిఐ మండల నాయకులు అనిల్ లు డిమాండ్ చేశారు. స్థానిక వెల్దుర్తి పట్టణంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎమ్మార్వో చంద్రశేఖర్ వర్మకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షుడు డి రాజు, సిపిఐ మండల నాయకులు అనిల్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో రైతుల భూముల రీ సర్వే చేపడుతున్నారు. చాలా గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వలన గ్రామాల్లో భూముల సమస్యలు తగాదాలు జరుగుతున్నాయని ప్రతి పేద రైతు ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటూ ఉన్న రైతుకు డి పట్టా పాసుబుక్కు ఆన్లైన్లో ఎక్కించి రీ సర్వే ద్వారా ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. రీ సర్వే గ్రామాలలో తూతూ మంత్రంగా రీ సర్వే చేసి కొంతమంది గ్రామ సర్వేయర్లు రాజకీయ నాయకుల మాటలు విని గ్రామాల్లో సర్వే చేయకుండా కూడా చేశామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారు. అలా రైతులను మోసం చేసే సర్వేయర్ లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సీమోను మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా దేశ ప్రజలకు అండ

## బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షులు శివ కేశవ




**ప్యాపిలి ఏప్రిల్ 06 ( సీమ కిరణం న్యూస్ ) :** బిజెపి జెండా దేశ ప్రజలకు అండ అని నంద్యాల జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి.దామోదర్ నాయుడు, యువ మోర్చా ప్యాపిలి మండలం అధ్యక్షులు శివ కేశవులు అన్నారు . భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో మొట్టమొదటిసారి యువ మోర్చా అధ్యక్షులు శివ కేశవ ఆధ్వర్యంలో జండా కట్టను ఏర్పాటు చేసి, పతాకావిష్కరణ గావించారు.ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షులు శివకేశవ మాట్లాడుతూ దేశాభివృద్ధికి కట్టుబడిన పార్టీ బిజెపి పార్టీ అని విప్లవాత్మక నిర్ణయాలతో పిఎం నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉంచారని , అమరావతి నిర్మాణంతో సహా ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ప్యాపిలి , జలదుర్గం గ్రామాలలో బిజెపి జండాను ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలి

## 23 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్



**ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 6 ( సీమ కిరణం న్యూస్ ) :** బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలని కారుణ్య కోటా కింద నియమితులైన అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. పనితీరులో నిబద్ధత కనబరచాలన్నారు. జాబ్ చార్ట్ పై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ చనిపోయిన సిబ్బంది తాలూక కుటుంబ సభ్యులు (భార్య/వారి పిల్లలకు) 23 మందికి కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం వీసీ హాలులో నియామక పత్రాలు అందజేశారు. వారిలో డిగ్రీ పాస్ అయిన ఎనిమిది మందికి సచివాలయంలో, ఏడుగురికి కలెక్టరేట్ లో, ఒక్కరికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన ఏడుగురికి వివిధ ప్రభుత్వ శాఖలలో కారుణ్య నియామకాల ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం. బి. అప్పలనాయుడు, కలెక్టరేట్ ఇన్ఛార్జి ఏవో ఆనంద్ కుమార్, ఆర్టీసీ పీవో తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, కలెక్టరేట్ ఎ.సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# మావిగన్ అభివృద్ధి మోడల్‌పై చర్చ మళ్లించేందుకు దుష్ప్రచారం: కన్నబాబు విమర్శలు



**ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 6 ( సీమ కిరణం న్యూస్ ) :** రాష్ట్ర అభివృద్ధిపై ప్రజల్లో మంచి స్పందన వస్తున్న మావిగన్ నమూనాను దారి మళ్లించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని కురసాల కన్నబాబు విమర్శించారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు గుడివాడ అమర్నాథ్, మజ్జి శ్రీనివాసరావు, కుంభ రవిబాబు పాల్గొన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి అభివృద్ధి చేసే మావిగన్ నమూనా రాష్ట్రానికి వృద్ధి కేంద్రంగా మారుతుందని, తక్కువ వ్యయంతో వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే పోర్టు, విమానాశ్రయం, జాతీయ రహదారులు వంటి సదుపాయాలు ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం సులభమని చెప్పారు. అమరావతి అభివృద్ధి పేరుతో భారీ వ్యయం అవసరమవుతుందని, ఆ ప్రాజెక్టు పూర్తికి చాలా కాలం పట్టే అవకాశముందని తెలిపారు. గతంలో దీర్ఘకాలం అధికారంలో ఉన్నప్పటికీ తక్కువ ఖర్చుతోనే పనులు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు భారీ ఖర్చులతో ప్రణాళికలు ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మావిగన్ నమూనాను ప్రతిపాదించారని, దీనికి ప్రజల్లో మద్దతు పెరుగుతుండటంతో దృష్టి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అమరావతి అంశంపై వివిధ వ్యాఖ్యలు వచ్చినప్పటికీ వాటిని ఖండించడంలో సంబంధిత నాయకత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. అమరావతి అభివృద్ధి పేరుతో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రచార కార్యక్రమాలకే పరిమితమవుతున్నారని, ప్రజల సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు కూడా పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

